788) సామంతం/రీతిగౌళ

ప|| నారాయణాచ్యుతానంత గోవింద హరి | సారముగ నీకు నే శరణంటినే ||

చ|| చలువయును వేడియును సటలసంసారంబు | తొలకు సుఖమొకవేళ దుఃఖమొకవేళ |
ఫలములివె యీరెండు బాపములు పుణ్యములు | పులుసు దీపును గలపి భుజియించ్నట్లు ||

చ|| పగలురాత్రులరీతి బహుజన్మమరణాలు | తగుమేను పొడచూపు తనుదానె తొలగు |
నగియించు నొకవేళ నలగించు నొకవేళ | వొగరుగారపువిడె ముబ్బించినట్లు ||

చ|| ఇహము బరమునువలెనె యెదిటికలయు నిజము | విహరించు భ్రాంతియును విభ్రాంతియును మతిని |
సహజశ్రీవేంకటేశ్వర నన్ను గరుణించి | బహువిధంబుల నన్ను బాలింపవే ||